జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18

సంపుటి 58 సంచిక 15

స్థాపితం: 1930

10-4-1987

శుక్రవారం

12 పేజీలు రూపాయి

'గాలి'కాలికింద గోతులు త్రవ్వేందెవరు?

(మా హైదరాబాదు ప్రతినిధి)

విద్యామంత్రి శ్రీ ముద్దుకృష్ణమనాయుడు రాజీనామాను ముఖ్యమంత్రి ఆమోదించిన తీరు రాజకీయంగా ఆయుష్షులను ఇళ్ళకు పంపడంలో తంత్రబాబునాయుడు చాకచక్యాన్ని మరొకసారి రుజువుచేసింది. ఈ ఘట్టం - తెలుగుదేశంపై మార్క్సిస్టుల పట్టుబడి నిరూపా స్పష్టపరుస్తూంది.

10 తరగతి ప్రశ్నాపత్రాలు వెల్లడి యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనగా ఎవరూ పరిగణించడంలేదు. దీని వెనుక పలు రాజకీయ ప్రోద్బలాలున్నాయన్నది పరిశీలకుల అభిప్రాయం. ప్రశ్నాపత్రాలను ఈసారి కలకత్తాలో ప్రింట్ చేశారు. సాధారణంగా పత్రాలను ప్రభుత్వ ప్రెస్‌లో భద్రపరుస్తారు. పరీక్షలరోజుకాని వాటిని సీలువిప్పరు. అందువల్ల ప్రెస్

> కలకత్తాలో ప్రశ్నాపత్రాల ప్రింటింగు, చిత్తూరు జిల్లా రాజకీయాలు, లెక్చరర్ల క్రోధం ఈ సంక్షోభానికి కారణాలైనాయా?

కీల స్థాయిలో పత్రాలను బయటపడటం అసాధారణ పరిస్థితులలో కాని జరగదు. ప్రింటింగ్ ప్రెస్‌నుంచి వెలికిరావడం మాత్రం చాలావరకు.

పైగా విద్యామంత్రికి, మార్క్సిస్టులకు చాలాకాలంనుంచి ఉత్తర్లోవిప్పగా వుంది. ఆయన కాక మార్గ్సమనీరూడా పీసి ముఖ్యమంత్రికి గతంలో సంహా ఇద్వారట. మొన్న పత్రికా కార్యాలయాలకు వెల్లడైన పత్రాలు చేర్చింది మార్క్సిస్టుల విద్యార్థి సంస్థ అయిన ఎస్ ఎఫ్ ఐ కార్యకర్తలే. 'దీనితో ముద్దుగారి భవిష్యత్ ఏమౌతుందో చూద్దాం' అనికూడా వీరు పత్రికలవారితో అన్నారు.

ఈ నేపథ్యాన్ని పరిశీలించిచూస్తే ప్రశ్నాపత్రాల 'లీక్' సహజంగా జరిగింది కాదేమోనన్న సందేహం కలుగుతుంది. మార్క్సిస్టుల అధికారంలో వున్న పశ్చిమ బెంగాల్ లో ప్రశ్నాపత్రాలు ప్రింట్ చేయించినందుకు పాపం ముద్దుకృష్ణమనాయుడు పశ్చాత్తాప పడుతున్నారు. చివరకు లెక్చరర్లు విద్యామంత్రి పట్లవున్న కోపంకూడా ఈసందర్భంలో పరిగణనకు తీసుకోవాలి.

ప్రశ్నాపత్రాల 'లీక్' కు ఇట్లా సందేహించదగిన అంశాలున్నట్లే విద్యామంత్రి 'లీక్'కు కూడా పలు రాజకీయ అనుమానాలున్నాయి. ఎలుకెడ్ కాలేజీ, ఎన్.టి.ఆర్. ప్రభుత్వం 10 కోట్ల రూపాయల మేరకు అరియర్స్ విడుదలచేసిందట. ఈ కంపెనీ లో దాదాపు 40 లక్షల రూపాయలు విద్యామంత్రి దండుకున్నారనేవదంతి, అప్పటి విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కాశీపాండ్యన్ ఈ వార్తను ముఖ్యమంత్రికి చేరవేశారట. అందువల్లే ముద్దుకృష్ణమనాయుడు

—తరువాయి 7వ పేజీలో

పిసిసినేతపై పెల్లుబుకుతున్న అసంతృప్తిజ్వాల

పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావుపై ఒత్తిడి పెరుగుతున్నది. ఎన్నికల తర్వాత ఆయన ఎక్కువ సమయం ఢిల్లీలో గడుపుతున్నారు. పార్టీ మీటింగు సమావేశాలు వుంటడం, పరిశ్ర

> మా హైదరాబాదు విలేఖరి

మల శాఖవంటి కీలకమైన శాఖను కేంద్ర మంత్రి మండలిలో నిర్వహించడంవల్ల ఆయన ఢిల్లీలో ఎక్కువసమయం గడిపి పలసిరావడం తప్పనిసరి. అయితే ప్రతికూలంగా వున్న రాష్ట్రంలో పి. సి. సి అధ్యక్షుడిగా నిర్వహిస్తున్న వ్యక్తి ఇట్లా వ్యవహారం నడపడం సాధ్యమా? దీనివల్ల పార్టీకి మేలుచేకూరుతుందా? అన్న ప్రశ్నలు తలయెత్తుతున్నాయి.

రాష్ట్ర రాజధానిలోనే వుండి పూర్తి సమయం వెచ్చించగలవ్యక్తి మాత్రమే కాదు రాష్ట్ర కాంగ్రెసుకు కావలసింది; అందరినీ కలుపుకుని పోగలిగిన వ్యక్తి అవసరం. అటువంటి నాయకత్వం వుంటేనే మరి మూడేళ్ళకు రానున్న అసెంబ్లీ ఎన్నికలకు పార్టీని సర్వసన్నద్ధం చేయగల సావకాశంవుంటుంది. శ్రీ వెంగళరావు అవిధంగా చేయగలుగుతున్నారని కాంగ్రెస్‌లో ఎక్కువమంది భావించడంలేదు.

మండల ఎన్నికలకు ముందు పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఎవరూ ఏమీ నోరు మెదపలేదుకాని ఈ ఎన్నికల తరువాత ఆయన తన వ్యక్తిగత ఘనవిజయంగా మలచుకోవడానికి, ఆ విధంగా ఢిల్లీలో ప్రచారం చేసుకోవడానికి ప్రయత్నాలు చేయడాన్ని మాత్రం ఇతరులు పార్టీలోని ఆయన ప్రత్యర్థులు సహించలేకపోతున్నారు.

శ్రీ వెంగళరావు నాయకత్వంపట్ల ప్రధాని శ్రీ రాజీవగాంధి సంతృప్తిగా వున్నారని ఆయన అనుయాయులు చెబుతున్నారు. పశ్చిమబెంగాల్, కేరళ ఫలితాలు వచ్చిన తర్వాత శ్రీ వెంగళరావు ఇమేజ్ ఢిల్లీలో పెరిగిందని, మండల ఎన్నికలలో ఓడిపోయినా మునిసిపల్ ఎన్నికలలో, ఆ తర్వాత ఉపఎన్నికలలో కాంగ్రెసు ఘనవిజయాలు సాధించడని దానికి ప్రోద్బలం వెంగళరావు నాయకత్వమేనని ఢిల్లీ నాయకులు నమ్ముతున్నట్లు ఆయన అనుయాయులు అంటున్నారు.

శ్రీ వెంగళరావు ప్రతినిధిగా గాంధీ

> వెంగళరావు ఉద్వాసన కోరుతూ ఎమ్మెల్యేలు ఢిల్లీ రైలెక్కుతున్నారు!

భవన్‌లో వుంటున్న పి సి సి కార్యదర్శి శ్రీ మంతెన వెంకటకృష్ణారావు తెలుగుదేశం వచ్చిన తర్వాత 1983 నుంచి ఆయా ఎన్నికలలో తెలుగుదేశం, కాంగ్రెసుకు వచ్చిన ఓట్ల వివరాలను, కాంగ్రెసుకు బలం పెరిగిందనడానికి పెరిగిన ఓట్లు గణాంక వివరాలను తెలియచేస్తూ వివరమైన నివేదికను అఖిలభారత కాంగ్రెసు కమిటీకి అందజేశారు. శ్రీ కృష్ణారావు ఢిల్లీలో వుండగానే రేక రాదని నుంచి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్ష పదవిలో మార్పులేదని, శ్రీ వెంగళరావు కొనసాగుతారని తెలుగు పత్రికలలో వార్తలు వెలువడ్డాయి. 1980 లో రామారావును మద్రాసు

—తరువాయి 7వ పేజీలో

జపాన్ సహకారంతో పరిశ్రమ నెలకొల్పుతున్న నెల్లూరీయులు

[illegible] పారిశ్రామిక పటంలో నెల్లూరు [illegible] ప్రత్యేకస్థానం లభించ లేదు. [illegible] మాత్రం విశేష ప్రాధాన్యం సంతరించుకుంటున్నారు. [illegible] పారిశ్రామిక రంగంవైపు దృష్టి మళ్ళి [illegible] అన్న ప్రశ్న తప్పనిసరిగా ఉదయిస్తుంది.

మన జిల్లాలో పరిశ్రమల సంఖ్య తక్కువే; కానీ మన జిల్లావాసులు ఇతర జిల్లాలలో, ఇతర రాష్ట్రాలలో నెలకొల్పుతున్న పరిశ్రమల సంఖ్యమాత్రం తక్కువేమీ కాదు. మరీ హైద్రాబాదు జంట నగరాల్లో పెరుగుతున్న పారిశ్రామిక వాడలలో ప్రతి మూడో పరిశ్రమతో నెల్లూరీయులకు సంబంధాలున్నాయనడం అతిశయోక్తి కాదు. మద్రాసు, తిరుపతులలో సైతం పారిశ్రామికంగా మనవారు ఎంతో పురోగతి సాధిస్తున్నారు.

ఇటువంటిదే మరొక సంస్థ — బిల్ పవర్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాదాపు రెండుకోట్ల పెట్టుబడితో, సికిందరాబాదుకు సమీపంలోని [illegible] నగర్‌లో నెలకొంటున్న ఈ పరిశ్రమ ప్రధాన ప్రమోటర్లు నెల్లూరీయులే! ఇదివరకు నెల్లూరు విద్యుత్‌గా [illegible] శ్రీ ఆర్. వెంకయ్యనాయుడు కుమారుడు శ్రీ రావిపాటి చంద్రశేఖరరావు దీనికి మేనేజింగ్ డైరెక్టరు. వెంకన్నపాళెం సర్పంచ్ శ్రీ మాంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి తనయ శ్రీమతి ఎం. లక్ష్మి మరొక ప్రధాన భాగస్వామి.

బిల్ పవర్ సిస్టమ్స్
మేనేజింగ్ డైరెక్టర్
ఆర్. చంద్రశేఖరరావు

చంద్రశేఖర్‌రావు ఇంజనీరింగు పట్టభద్రుడు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి 1979 [illegible]

[illegible] "ట్రిపుల్ పవర్ సిస్టమ్" [illegible] "లీనియర్ పవర్ సిస్టం"తో తయారైన యంత్రం [illegible]

[illegible] ఈ పరిశ్రమలో [illegible] —తరువాయి 8వ పేజీలో

పినాకిని తీరం

ఒక దేవరహస్యం

"[illegible] గుసగుసలు వినిపించింది....." [illegible] దేవరహస్యం అంటు [illegible] అది పరమ నిగూఢమైన రహస్యం!

జిల్లా ప్రజాపరిషత్తు తెలుగుదేశం అభ్యర్థి ఎవరు అనే చర్చ జరుగుతున్న సమయంలో శ్రీ [illegible] నారసింహారెడ్డి [illegible] మేము ప్రకటించిన వార్త అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది; నారసింహారెడ్డి [illegible]

[illegible]

మేథావులు, కర్తవ్యర్త — [illegible] తెలిసిందే!

నారసింహారెడ్డి [illegible] వారు ఎవరు అంటే వారు ఒకరో ఇద్దరో [illegible]

[illegible]

—తరువాయి 8వ పేజీలో

జమీన్ రైతు

పత్రికా స్వాతంత్ర్యం

పత్రికలకు శాసనసభలకు మధ్య తరచు ఘర్షణలు సంభవిస్తున్నాయి; అందులో పైచేయి ఎప్పుడూ శాసనసభలదే. పత్రికా స్వాతంత్ర్యమా, శాసనసభల హక్కులా అంటే శాసనసభల హక్కులే ప్రధానమవుతున్నాయి. చివాట్లు పత్రికే దాసోహమనడమో లేక దండనకు గురికావడమో జరుగుతున్నది. దీనికి తార్కాణం తమిళనాడు అసెంబ్లీ 'ఆనందవికటన్' వారపత్రిక సంపాదకుడికి విధించిన మూడుమాసాల కఠినశిక్ష!

సాధారణంగా పరిస్థితి శాసనసభలు పత్రికా సంపాదకుడికి శిక్షవిధించేవరకు రాదు. వ్రాసినదానికి సంపాదకుడు విచారం వ్యక్తంచేయడమో, లేక సభాహక్కుల సంఘం కాస్త ఉదారంగా వ్యవహరించడమో, అదీకాకుంటే స్పీకరే సర్దుబాటుగా వ్యవహరించడమో జరుగుతుంటుందిగాని, సభాహక్కుల ధిక్కరణలకు స్పీకరే శిక్షవిధించడం, అది వెంటనే అమలుజరపడం బహుశా "ఆనంద వికటన్" సంపాదకుని సంఘటనే మొదటిదికావచ్చు.

ఒక పత్రిక సభాహక్కులకు భంగకరంగా వ్యవహరించిందని సభ్యులెవరైనా శాసనసభలో తీర్మానం ప్రతిపాదించినపుడు దానిపై వెంటనే నిర్ణయం తీసుకోవడం జరగదు. స్పీకరు దానిని పరిశీలించి, అందులో సభాహక్కులకు భంగం జరిగినట్లు సంతృప్తి పడాలి. అలా సంతృప్తి పడినతర్వాత దాన్ని సభాహక్కుల సంఘానికి పంపించాలి; సభాహక్కులసంఘం ఆ పత్రికాసంపాదకుని వాదనను వినాలి; అతని సంజాయిషీకి తగిన అవకాశం ఇవ్వాలి; సంపాదకుని సమాధానం తమకు సంతృప్తి కల్గించకుంటే, సిఫారసులతో తమ రిపోర్టును సభాహక్కుల సంఘం శాసనసభకు పంపాలి; అప్పుడు తుదినిర్ణయం శాసనసభది. ఇంత తతంగముండగా తమిళనాడు స్పీకరు ఈ సాంప్రదాయానికి విరుద్ధంగా సంపాదకుడికి శిక్ష విధించడమనేది అధికారము అవకాశమువున్నా, నిరంకుశ చర్య అవుతుంది.

సభాహక్కులనేవికూడా ఆయాప్రభుత్వాలు పత్రికలమధ్య వున్న సంబంధాలమీద ఆధారపడివుంటున్నాయికాని, కోర్టులలోవలె కేవలం చట్టాలనుబట్టో రాజ్యాంగాన్నిబట్టో వుండడంలేదు. లోగడ ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో 'ఈనాడు' ప్రధాన సంపాదకుడు రామోజీరావుమీద సభాహక్కుల భంగకర నేరారోపణ జరిగినప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం సంపాదకుని పరువు కాపాడడానికి శాసనమండలిని న్యూనతపరచిన సంఘటన వుంది. అంటే సభాహక్కుల ధిక్కరణ అనేది కేవలం ప్రభుత్వ ఇష్టాయిష్టాలమీద, అభిమాన దురభిమానాలమీద ఆధారపడివుంటుందని దీనివల్ల విదితమవుతుంది.

"ఆనంద వికటన్" వ్యవహారంలో అటు ప్రభుత్వము ఇటు ఆ సంపాదకుడు పట్టుదలలకు పోయినందువల్ల దురదృష్టకరమైన ఈ పరిణామం అనివార్యమైంది. కేంద్రప్రభుత్వ పరోక్షజోక్యంతో కాని ఇది సుఖాంతం కాలేదు. ఎంత పరుషంగావున్నా, ఎంత వ్యక్తిగతంగా కనిపించినా వ్యంగ్యచిత్రాన్ని తీవ్రమైన విషయంగా తీసుకోకపోవడం సత్సాంప్రదాయం. 1937 ఎన్నికలలో కొందరు జస్టిస్‌పార్టీ నాయకులనుగూర్చి 'జమీన్‌రైతు' ప్రకటించిన వ్యంగ్య చిత్రాల పరంపర ఆయావ్యక్తులకు ఆగ్రహం కల్గించినా, ప్రభుత్వం వారిదే అయినా, పత్రికమీద చర్యజరిపించుటకు వారు పూనుకోలేదు. ఇప్పుడు ఆనందవికటన్ సంపాదకుడికి తమిళనాడు శాసనసభ విధించిన శిక్ష వ్యంగ్యచిత్రానికి సంబంధించినదే. అనాటి జస్టిస్ పార్టీవారు, బ్రిటిష్ ప్రభుత్వం చూపిన సహనాన్ని, సువిశాలదృష్టిని ఔదార్యభావాన్ని, మనప్రభుత్వాలు, మన శాసనసభలు ప్రదర్శించలేకపోవడం విచారకరం!

పత్రికా స్వాతంత్ర్యమనడమేగాని పత్రికలకు ఎందులోనూ స్వతంత్రముండడంలేదు. ఏదివ్రాయాలన్నా చేతులకు సంకెళ్ళు వేసుకొని వ్రాయవలసినట్లుగా వుంది. పత్రికా స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగపరచడాన్ని సహించమని ఎవ్వరూ చెప్పడు కాని, ప్రజాసమస్యలకు సంబంధించి వాస్తవ విషయాలను వెల్లడించే స్వేచ్ఛ పత్రికలకుండాలి; రాజ్యాంగ పరంగా అటువంటి స్వేచ్ఛ పునఃనిర్వచించబడడం, ఆనంద వికటన్ సంపాదకుడికి జరిగిన అవమానం దేశంలో మరొక సంపాదకుడికి జరగకుండడం అవసరం.

జమీన్‌రైతు

12-4-1937

ఏప్రిల్ 9 తేదిలావలసిన సాధారణ సంచిక బదులుగా 12 తేది 32 పేజీల ఉగాది ప్రత్యేక సంచిక వెలువడింది. అనాటి నెల్లూరు జిల్లా రాజకీయవారులు, వ్యాపారులు, కవులు, పత్రికా సంపాదకులు, సర్వమ నాయకులగురించి వివరాలు ఫోటోలు అధికసంఖ్యలో ప్రచురించారు. మోచర్ల రామకృష్ణయ్య, నారప రెడ్డి కామిరెడ్డి వంటి కవులపద్యాలు చాలానేవున్నాయి. జమీందారులను హేళనచేస్తూ ప్రచురించే కార్టూన్లు మామూలే!

అరోజుల్లో సుప్రసిద్ధమైన రామానాయుడుగారి గేయం "ఎరుపమేఘం మది" ప్రచురితమైందికూడా ఈ సంచికలోనే! నాయుడుగారే రచించిన రైతుల దీనాలాపన్ని వర్ణించే ఒక పద్యం చూడండి–

సీ. ఏన్యాకసాగింతఎద్దులేకే ఏర్పడ్డ–
అదునుకు విత్తనంబులకలేక–
కొంపలో గింజలు కూటికిలేకలేక–

ఖార్య మానముగా పట్టలేక–
ఈసారి పన్ను సమర్పించలేక–
తినిబట్ట లప్పులకులేక–
గతసాలు బాకీలు గడువుమించుటలేక–
నాముగింజలతోరక్త రాములేక–
అన్ని యిక్కట్ల సమ్రమింగి
వేయుచుండ
పాతముజరాలవారకు పాడు దిక్కి
అమలు జరుపంగ వారంటుపం దలెత్తి
కటకటా!! ఎవ్వియిక్కట్ల
గడువగలను.

జమీందారీ విధానంలో రైతుల

50 ఏళ్ల క్రితం ఈ వారం

ఆర్థికంగా ఎంతగా చితికిపోయినది, శిస్తు బాకీలపేరుతో ఎస్టేటువారు దాని నెలా వేధిస్తున్నది ఈ పద్యంలో కరుణాత్మకంగా వివరించాను నాయుడుగారు. ఒక కార్టూనుకూడా దీనికి జతకల్పారు.

మైకా వ్యాపారంద్వారా నెల్లూరు జిల్లాపేరును ప్రపంచవ్యాప్తంచేసిన దనార్యులు, చేతి? ఎముకలేని దానకర్తలు అనే ఉపమానానికి అతికినట్లు సరితదే మహనీయులు స్వర్గీయ అందూరు సుబ్బారాయుడు పై సవివరమైన వ్యాసం ఆయన ఫోటోతోసహా ప్రచురితమై వుందిందులో ఇందుకూరుపేట ప్రస్తుతం బాలిక హైస్కూలు వసతి వున్న ఆయన భవంతిని అప్పటిలో జర్మని ఇండియా కార్యాలయాలు, పాతికవేల అంచనాతో నిర్మించారట.

పరివర్తన అనేపేరుతో ఒక కథకూడా ప్రచురించారు. అంతే గాక ఇతర విశేషాలనేకం. "యం వి." అనే పాత కేరాల కత్తి, ఇప్పట్లేదు ఆ నాటి చిత్రపటములపై సమగ్రమైనవిపులంగా చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య వంటి నాయకుల, బెజవాడ గోపాల రెడ్డి, బద్దిపూడి వెంకటనారాయణ రెడ్డి వంటి తొలి శాసన సభ్యుల ఫోటోలు ప్రచురించారు.

జమీందారీ ఉద్యమం, ఖద్దరు పరిశ్రమ, ప్రపంచయుద్ధం వంటి పలు అంశాలపై వ్యాసాలున్నాయి. నిజాం నవాబు రైతుల కష్టాలెరిగినవారని, శిస్తు రెమిషన్లు, అప్పునకు శీఘ్రతలో ఉదారంగా వ్యవహరిస్తున్నారని ప్రశంసిస్తూ ఒక చిన్న వ్యాసముంది. అనక్తి కలిగించే విషయమిది. ఈ వ్యాసంలోనే నిజాం ఆపారధనరాసుల మహిమనుకూడా వర్ణించివున్నారు.

రాయలసీమ నుంచి నెల్లూరుకు రైలుమార్గం ఏర్పరచడం అవసరం!

రాయలసీమ ప్రాంతంనుండి నెల్లూరుకు కొత్తరైల్వే లైను నిర్మించే ప్రతిపాదన ఏదీ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని, రైల్వే మంత్రి ఈ మధ్య లోక్‌సభలో ప్రకటించారు. కాని రాయలసీమ నుండి నెల్లూరుకు రైల్వేమార్గం నిర్మించడం అవసరం. వెనుకబడివున్న ఈ ప్రాంతం అభివృద్ధికి ఈ రైల్వే లైను ఎంతో తోడ్పడుతుంది. రాయలసీమ ఖనిజాలు రైలుద్వారా నెల్లూరుకు చేర్చి, కృష్ణాపట్నం నుండి పడవలద్వారా ఎగుమతులుచేసే ఏర్పాటు జరిగితే ఇటు కృష్ణాపట్నం రేవు అభివృద్ధిచెందుతుంది; అటు జిల్లాకూడా బాగుపడుతుంది. పార్లమెంటు సభ్యులు ఈ విషయమై గట్టి కృషి జరపడం అవసరం.

–నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి
హైదరాబాదు

జనవాణి

రెవిన్యూమంత్రి ద్విపాత్రాభినయం

తెలుగు మంత్రులు తెలుగుప్రజలను పిచ్చివాళ్ళనుకుంటున్నారో, వెర్రివాళ్ళనుకుంటున్నారో తెలియడు కాని, ఒక్కొక్కసారి వారుచేసే చేష్టలను చూస్తే తెలా– అన్పిస్తుంది. మొన్నొక రోజు రేడియో ప్రాంతీయ వార్తలలో రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అసెంబ్లీలో ఏదో ప్రశ్నకు జవాబుచెప్పినట్లు వచ్చింది; వెనువెంటనే ఆయన నెల్లూరులో హాస్పిటల్ను జారెనట్లు నెల్లూరుకు గోనే వర్తా ప్రకటన విడుదల చేశారన్న వార్తా వచ్చింది. ఒకేరోజు ఒకేవ్యక్తి రెండు వేరేచోట్ల వుండడం ఎలా సాధ్యం? ఎప్పటిలా శాసనసభ కార్యాలయ కొత్త– రేడియో చెప్పించి ప్రజలను మోసగించడం తప్పు మరెందుకిది? అసలు ఎక్కడో మారుమూలగ్రామంలో ఒకచిన్న హాస్టలు మంజూరైతే, దానిని రెవిన్యూ మంత్రిగారు ప్రకటించాలా? ఆ వార్తను ఒకటికిపదిసార్లు రేడియోలో ప్రసారం చేయాలా? వినేవారికి ఇవి హాస్యాస్పదంగా వున్నా ప్రజల భ్రమ కల్గిస్తున్నాయి ఇవి.

నెల్లూరు –ఎస్. వి. కుమార్

ఏ సీ రూముల్లో ఎంత కష్టపడాలో ...?

ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తన పార్టీని కష్టపడాలని పార్టీ గా ఆదేశించారు; తన ఆఫీసు ఏసీ గదుల్లోనే పనిచేసేవారు

–8వ పేజీలో

మేము–మీరు

గ్రామీణులలో భ్రమలు లేవు

జిల్లా మండల ప్రజా పరిషత్‌లలో తెలుగుదేశం విజయాన్ని సమీక్షిస్తూ, "విద్య విజ్ఞానం లోకజ్ఞానం, రాజకీయ అవగాహనలేని గ్రామీణప్రజలు తెలుగుదేశం టక్కుటమారాలకు, ముఖ్యమంత్రి రామారావు వేషభాషలకు మోసపోయారని (మార్చి 20 తేదీ) వ్రాశారు.

అయితే గ్రామీణ ప్రజలు మీరనుకున్నట్లు అమాయకులు కాదు. భ్రమలు అంతకంటే లేవు. కిలో బియ్యం వంటి కథలతో తెలుగుదేశం, గ్రామీణుల అభిమానాన్ని చూరగొన్నది. అందుకే వారు దానిని ఆదరించారు తప్ప. ఓటు హక్కు వినియోగించుకునే విజ్ఞానం గ్రామీణులలో లేక పోలేదు.

సౌత్‌మోపూరు –బండ్ల శ్రీకాంతబాబు

మామిడితోటల పెంపకం....

ఆర్థికంగా లాభమేకాదు- ఆనందాన్నిచ్చే అలవాటుకూడా

మనదేశంలో పురాతన కాలంనుండి వృక్షశాస్త్రం తోటలుగాని, పెరటిచెట్లుగా గాని, పెంచే ఆచారముకృషి. వంటిది పెంపకం అనేది ఒక అహ్లాదకరమైన కార్యక్రమం; తోటలు పెంచడంవల్ల ఎంతో ఆనందాన్ని పొందవచ్చు.

పండ్లచెట్లు నాటినతరువాత అయిదు, ఆరు సంవత్సరాలకుగాని పూర్తి ఫలితాన్నివ్వవు. అందుచే పండ్లచెట్లు నాటడం లోను, వాటిని పెంచడంలోను జాగ్రత్త వహించాలి. కొన్ని అంశాలు ముఖ్యంగా పాటించవలసివుంటుంది.

పండ్లమొక్కల పెంపకంలో ముఖ్యమైనది మొక్కల ఎంపిక. 5, 6 సంవత్సరాల తరువాతగాని చెట్లకాపు మనకు తెలియదుగదా! మనం మంచి మొక్కలను మొదటే ఎంపిక చేసుకోకపోయినచో తరువాత అవి సరిగా కాయడంలేదని బాధపడి ఉపయోగంవుండదు.

పెరుగుతున్న ఫలజాతులలో ఎక్కువ వాటిని, అంటే మామిడి, నారింజ, జామ, వంటి మొదలైనవాటిని విత్తనాలద్వారా కాక "అంట్లు" మూలంగా పెంచడం వ్యాపారరీత్యా ముఖ్యమైవుంది. అంటే విత్తనాల నుంచి వచ్చిన చెట్లు మంచిగుణాలను కలిగివున్నప్పటికీ విత్తనాలద్వారా పెంచిన "తల్లి చెట్టు" లక్షణాలను పోలివుండడం అరుదు. కాని అంట్లమూలంగా పెంచి నవి అన్నివిధాలా- అంటే కాపులోను, రంగులోను, ఆకారంవంటి గుణాలలోను తల్లిదానిని పోలివుంటాయి. అందువల్ల అటువంటి రకాలను 'అంట్లు' ద్వారా పెంచడం శ్రేయస్కరం.

అన్ని పండ్లలోకీ మామిడి ఎక్కువ సాగులో వుంది.

మామిడిపూలలో సాధారణంగా పర పరాగ సంపర్కంద్వారా ఫలోత్పత్తి జరుగుతుంటుంది. అందువల్ల విత్తనం నుండి పుట్టిన మొక్కలు తల్లి రకానికి భిన్నంగా వుండడం సంభవిస్తుంది. కాబట్టి ప్రశస్తమైన రకాలు ఇతర రకాలతో కలిసిపోకుండా ఉండటానికి మామిడి అంటు సేవారకు వ్యాప్తిలోవుంది. దీనివల్ల ప్రమాణీకరణ కర్తరాకరణ, వాటి వ్యాప్తికి అవకాశం కల్గుతుంది. అంతేగాక, మామిడి అంటుమొక్క, టెంకమొక్కకంటే త్వరగా కాపుకువస్తుంది.

మంచి అంట్లలక్షణాలు ఇవి.- 1) అంటుమొక్క కాండం, ఎంచినకొమ్మ కాండం ఒకేమందం కలిగి అంటిన చోట భారీకేక గట్టిగా కలిసి ఉండాలి. 2) అంటుకొనిన భాగం క్రింద ఏ విధమైన కొమ్మలు ఉండరాదు. 3) అంటు కట్టిన కొమ్మ మంచి ఆకులను కలిగి, ఏటవాలుగా పెరుగుతుండాలి. లేకపోతే మొక్క తలయే బలంగా పెరిగి, అంటు కట్టిన కొమ్మ పెరగకుండా వాడిపోతుంది.

మామిడిఅంట్లు తోటలో నాటేటప్పుడు తీసుకోవాల్సిన సూచనలు ఇవి: భూమిని తగినంతలోతుగా దున్ని బాగుచేసి ఒక మీటరు వ్యాసం, లోతుకల్గిన గుంటలను త్రవ్వాలి. మొక్కలను సమచతురపు పద్ధతిలో కాని, సమ త్రికోణపు పద్ధతిలోగాని, దీర్ఘ చతురస్రంలోగాని, వరుసలలో నాటాలి అంట్లను సుమారు 8-10 మీటర్ల దూరంలో నాటడం మంచిది.

అంట్లు గుంటలలో నాటడానికి ముందుగా 50 కిలోలు బాగా చీకిన పశువుల ఎరువు, రెండు కిలోల సూపరు ఫాస్ఫేటు, చెదలు రాకుండా 100 గ్రా. బి. హెచ్. సి 10 శాతం పొడిని తవ్విన మట్టితో కలిపి గుంటలను నింపాలి.

ఇప్పుడు, అంటుమొక్కను మట్టి గడ్డతోసహా, తీసి వ్రేళ్ళు కదలకుండ గుంటలో నాటాలి. ఆ తరువాత మట్టితో గట్టిగా నొక్కాలి. గాలికి పడిపోకుండా చిన్నకొయ్యనుపాతి దానికి కట్టాలి.

మామిడివేరు బాగా లోతుగాపోతుంది. కుండీలలో మొక్కలనుపెంచి వాటిని మరలా తోటలో వేసేటప్పుడు వేరు దెబ్బ తింటుంది. వేరు దెబ్బతినకుండా వుండా లంటే మొక్కలను తోటలో పెంచి అక్కడే అంటుకట్టుకోవచ్చు. ఇట్లా చెయ్యడం చాలా మంచిదని. అంటే అంట్లు నాటు కోవడమేగాక, తోటలోనే మొలకలను పెంచి వాటికి కావలసినరకాలతో అంట్లు కట్టవచ్చు. గుంటలకు 3 చొప్పున టెంక లనునాటి అవి మొలచిన తరువాత రెండింట్లో బలమైన మొక్కలను చూసి మనకు కావలసినరకం కొమ్మతో అంట్లు కట్టాలి. మొక్కచుట్టూ పాదుచేసి అవసరంకొద్దీ నీరుపోస్తూవుండాలి.

అంట్ల మొక్కలను గురించి తీసుకో వలసిన జాగ్రత్తలు: నాటినఅంట్లు ఏవైనా చనిపోతే కొత్త అంట్లతో వాటి ఖాళీలను భర్తీ చేయాలి, అంటుభాగం క్రిందవచ్చే చిగుళ్ళను తుంచివేయాలి మొక్క మీటరు ఎత్తు పెరిగిన తరువాత తలను కత్తిరించి కొమ్మలను నలువైపులా పెరుగనివ్వడం మంచిది.

అంట్లకు చీడ పీడలనుంచి తగిన రక్షణ కల్పించాలి ★

డాక్టర్ సిద్దారెడ్డి ఈశ్వరరెడ్డి
ఎం. ఎస్‌సి., (అగ్రి) పి హెచ్.డి., ఎం ఐ ఐ. ఎ. టి.

గూడూరు మునిసిపాలిటీ వార్డులవారీ ఓట్ల వివరం

1 వ వార్డు
పోలైనవి 859
కోడూరు శ్రీనివాసులురెడ్డి (కాం) 491
మహంకాళి శ్రీరామమూర్తి (తె దే) 300;
సూరపనేని లక్ష్మీనారాయణశాస్త్రి (స్వ) 50

2
పోలైనవి 460
ఈగా లక్ష్మమ్మ (తెదే) 247
దేగా వీరాస్వామి (కాం) 204;

3
పోలైన ఓట్లు: 826
బల్లి వెంకటరమణయ్య (కాం) 444
గాయం వెంకటరమణయ్య (తెదే) 365

4
పోలైన ఓట్లు: 1001
సుబ్బారెడ్డి మోహన్‌రెడ్డి (స్వ) 544
షేక్ కాలేషా (సి.పి.ఎం) 273; షేక్ నాగూరుసాహెబ్ (కాం) 154

5
పోలైన ఓట్లు 848
ఎల్లసిరి గోపాలరెడ్డి (కాం) 493
అన్నంగి ప్రభాకరరావు (తె దే) 341

6
పోలైన ఓట్లు: 869
సింగంసెట్టి నాగేశ్వరరావు (కాం) 307
కమమూరు చంద్రశేఖరరెడ్డి (తె. దే.) 262; యాళ్ళపల్లి గురవయ్య (స్వ) 151; కందనూరు రామచంద్రయ్య (స్వ) 110.

7
పోలయినవి : 926
ఎల్లసిరి రవీంద్రనాథరెడ్డి (కాం) 279
అంగడి కృష్ణయ్య (తె దే) 263;
దారూరు వెంకటసుబ్బయ్య (ఇ) 215;
షేక్ అబ్దుల్ లతీఫ్ (స్వ) 141;
ముప్పాళ్ళ రాఘవరాజు (స్వ) 1.

8
పోలయినవి : 934
కొట్టు ఉదయకుమార్ (తె దే) 420
పేట రమణయ్య (కాం) 225; పిండి భాస్కరరావు (స్వ) 184; అంజూరు వెంకమ్మ (స్వ) 64; దేవిరెడ్డి సుందరయ్య (స్వ) 32

9
పోలయినవి : 904
కోనూరు రాజగోపాల్ (కాం) 481
బద్రి కోటేశ్వరరావు (తె దే) 394; షేక్ అబ్దుల్లా (స్వ) 12; కోనూరు వెంకట నారాయణ 1.

10
పోలయినవి : 1048
తిరుపతి వెంకటేశ్వర్లునాయుడు (తె దే) 538
కాకాటి శ్రీధరరెడ్డి (కాం) 355; సోమరాజపల్లి వెంకటరమణయ్య (స్వ) 123; పెళ్లేటి రాధాకృష్ణారెడ్డి (స్వ) 9

—గరవ 10వ పేజీలో

ప్రైవేటు బస్సులు పోయినా ప్రయాణీకుల కష్టాలు తీరలేదు!

నెల్లూరులో ప్రైవేటు సర్వీసు లన్నింటికాలం, టౌన్ బస్సులను నరక లోకపు వాగిలాలుగా పిలుచుకోవడం పౌరులకు అలవాటైపోయింది. ఆర్టీసీ బస్సు వచ్చినతర్వాత వాటిపీడ విరగడైందని సంతోషించనివారులేరు. కాని ఇప్పటి పరిస్థితి చూస్తుంటే పెనంమీదనుంచి పొయ్యిలో పడ్డామా అనే సందేహం కల్గుతూంది.

రద్దీ బాగా పెరిగింది. బస్సులు చాలడంలేదు. ప్రయాణీకుల సమస్యలలో ఏమాత్రం మార్పులేదు. అన్నింటికంటే ప్రధాన సమస్య- వేళకి ఏ బస్సూ రాకపోవడం. ఏ స్టాపు దగ్గర ఎప్పుడు ఏ నంబరుబస్సు వస్తుందో తెలియదు; చెప్పేవారు అసలే లేరు. వస్తే ఒక్కసారి నాలుగైదు బస్సులు వరుసగా వస్తాయి; లేకుంటే గంటనిలబడినా అతీగతీవుండదు.

బస్సు కదిలినదాకా పోవడం లేదు లోపల, బయట సీట్లమీద ఉన్న గుళ్ళమీద దుమ్ము పేరుకునివుంటూంది. అన్నీగుడ్డకేనరకుని బస్సెక్కితే, దిగేనరికి ఏదుపొక్కలితక్కువ కండక్టర్లు డ్రైవర్లు టౌనురీత్యా ప్రవర్తనతో లేనిపోని చిక్కులు వస్తున్నాయి. ఒక్కొక్కసారి స్టాపులోనే ఆగడంలేదు బస్సు. ఆర్టీసీ అయినా, ఓవర్‌లోడింగులు, వాటికోసం పేచీలు, రోడ్డుకు అడ్డంగా బస్సులు నిలపడంవంటి సమస్యలూ తప్పడంలేదు.

ఆర్టీసీ అధికారులు టౌన్ సర్వీసుల నిర్వహణపై పరిశీలనచేసి, తిరిగి ప్రయాణీకుల అభిప్రాయ సేకరణ జరిపి, సర్వీసులలో మెరుగుదల సాధించాలని కోరుతున్నారు మా పాఠకుడు- శ్రీ పి. ఆర్. బి. అభిలాష్!

నెల్లూరు సంగతులు

రిక్షాల ప్రదర్శన

రిక్షా కార్మికుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ మొన్న 29 తేదీ టౌన్లో పెద్ద రిక్షాల ప్రదర్శన జరిగింది. తర్వాత సభజరిగా! రాష్ట్ర రిక్షా కార్మిక నాయకుడు శ్రీ బి శ్రీనివాసులు, శ్రీ మాదాల శ్రీమన్నారాయణ, శ్రీ కనుపూరు శ్రీనివాసులు, శ్రీ పదవల సుధాకర్ తదితరులు మాట్లాడారు.

రోటరీ సాహిత్యసభ

నెల్లూరు టౌన్ నార్త్ రోటరీక్లబ్ ఉగాదిరోజు సాహిత్య సభ ఏర్పాటు చేసింది. శ్రీ దొంతూరు హనుమచ్ఛాస్త్రి రామశర్మ 'రామాయణంలో రాముడిపాత్ర' పై మాట్లాడారు. రోటేరియన్ శ్రీ శంకర ప్రసాద్ సభ నిర్వహించారు.

జైలులో ఉగాది

జిల్లా జైలు సూపరింటెండెంట్ శ్రీ పి. గురవయ్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడిగానో, కాలేజీ ప్రిన్సిపాల్‌గానో వుండవలసినవారు. ఏ కృషియైనా కార్యక్రమం లేనిదే ఆయనకు తోచదు. ఖైదీలకు కావలసినంత కాలక్షేపం.

ఉగాదిరోజుకూడా జైలులో ఇంద్రజాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. అపూర్వ మేజిక్ యజమాని శ్రీ కె కృష్ణమూర్తి, శ్రీ బి. దివాకర్ ఈ కార్యక్రమం నడిపారు. కుమారి బి దీప ఆంధ్ర నృత్యం చేసింది. నెల్లూరు లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమాల ఏర్పాట్లు పర్యవేక్షించింది.

టీచర్స్ ఫెడరేషన్

ఆం. ప్ర. టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ కె గాంధయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఇ. లక్ష్మణరావు, కార్యదర్శులుగా శ్రీ కె. వి. పార్థివేశ్వరశర్మ, డి కోటయ్య, ఎల్. వెంకటసుబ్బయ్య, కె. శ్రీనివాసులు, పి కోటయ్య ఎన్నికైనారు. ఈ సందర్భంగా జరిగిన సమా

—8 వ పేజీలో

పచ్చచొక్కా తొడిగితే పచ్చిహంతకుడైనా ఫర్వాలేదా?

ఆత్మకూరు తాలూకా ఎన్నవాడ గ్రామంలో కాంగ్రెస్ అభిమాని అయిన దశరథరామిరెడ్డి నరసింహులు అనే రైతుకు చెందిన ఐదెకరాల వరికుప్పను తెలుగుదేశం కార్యకర్తలు తగులబెట్టారట. 28 తేది జరిగిందీ ఘోరం. మండల ఎన్నికల కౌంటింగ్ ఫలితమిది. పరిహారం పుట్టక కోల్పోయిన పాపనా విచారగ్రస్తులైన పోలీసులకు ఫిర్యాదు చేయబోతే, రెండు చేతులు ఎంచుకున్నారట. రక్తంపీల్చే జలగలవంటి ఈ పోలీసుల బొజ్జలకి మరింత మెండెక్కడానికి వర సింహులు కాంగ్రెస్ నాయకులద్వారా కలెక్టరుకు మొరపెట్టుకున్నారు.

అయితే మండలాధ్యక్షుడైన శ్రీ కృష్ణారెడ్డి ఏటికి అభయహస్తం ప్రసాదింతా మంది హరిజన గిరిజనులు శాశ్వత గృహనిర్మాణపథకం కోసం రూ 381 లు కట్టారట. అయితే వారికిప్పటివరకు ఇళ్ళు మంజూరు చేయలేదని, అడిగితే సమాధానం చెప్పేవారుకూడా కన్పించటంలేదని చేరిమాలనుంచి శ్రీ కాకుల వంచలరావు ఆవేశంగా ఒకజాబు వ్రాశారు.

అయ్యా, ఈ తెలుగురాజ్యంలో పచ్చ చొక్కాలు తొడిగితేనే ప్రభుత్వ సాయ ముందేమో; ఆ హరిజనులందరికీ తనుపు రంగుపులిమి రెవిన్యూ మంత్రిగారి ఎదుట నిలబెట్టండి. మీ కోరికలు తీరుతాయి.

ఎన్నికల తిట్టు-ఆత్మకూరు ఆత్మహత్య

ఆత్మకూరు తాలూకా ఏర్లగుడిపాడులో 27 తేది ఒక యువకుడు ఎండ్రిన్ త్రాగి చనిపోయాడు. పొన్నలగడ్డ కృష్ణయ్య (23) అనే ఈ యువకుడు మొన్న మండల ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థికి పనిచేశాడట. అతని మామ తెలుగుదేశం అభిమానిలట. కృష్ణయ్య తెలుగుదేశానికి కాకుండా స్వతంత్ర అభ్యర్థికి పనిచేసి వందుకువచ్చాయించడంమొదలుపెట్టారట. అతిట్లు భరించలేక 27 తేది ఎండ్రిన్ త్రాగి చనిపోయాడు, పాపం!

మిత్రమండలి వార్తలు

వెన్నూరు మిత్రమండలి నిత్యం వార్తలలో వుంటున్నది. ప్రతినెలా ఏదో ఒక కార్యక్రమం జరుపుతూనే వుండడం దీనికి కారణమేమో! జిల్లాలో ఇంత చురుకుగా నిర్వహింపబడే గ్రామీణ సేవా సంఘం మరేదీ మాకు కన్పించడంలేదు. ఈవారంలో వాటిని కొన్ని వార్తలు వినండి-

మిత్రమండలి తరఫున నేయుకవితా సంకలనం ఒకటి ప్రచురించతలపెట్టారు- కవిత్వంపై ఆసక్తి వున్నవారెవరైనా తమ కవితలను 30 తేదీలోగా మిత్రమండలికార్యదర్శి, వెన్నూరు, గూడూరు చిరునామాకు పంపండి!

* * *

మొన్న ఫిబ్రవరిలో ఘంటసాల వర్ధంతి సందర్భంగా పాటల పోటీలు నిర్వహించారు. గూడూరు పింగాణీ ఫ్యాక్టరీ మేనేజరు శ్రీ ఎం. వసంతరావు, శ్రీ ఘంటసాల వెంకటరత్న కుమార్, డాక్టర్ వై. జె. ప్రభాకరరెడ్డి, శ్రీ టి. ఎ. నారాయణ, శ్రీ ఎల్. శివప్రసాద్ తదితరులు మాట్లాడారు; శ్రీ కె. వి. రాజ బహుమతులు పంచారు.

* * *

మార్చి 29 తేది ఉచిత శిశువైద్య శిబిరం నిర్వహించారు. గూడూరు మండలాధ్యక్షుడు శ్రీ వేమూరు విజయమోహన రెడ్డి ప్రారంభించారు. నెల్లూరు డాక్టరు శ్రీ రామదాసు, గూడూరు డాక్టరు శ్రీ ఎల్.ఎ.సిద్దిఖ్ దాదాపు రెండువందలమంది పిల్లలను పరీక్షించి మందులిచ్చారు.

* * *

ఉగాదిరోజు వ్యాసరచన పోటీలు జరిగాయి; విజేతలకు డాక్టర్ సి. శివయ్య బహుమతులిచ్చారు.

* * *

వెంకటగిరికోట్లో మిత్రమండలి ఒక తరిచేంద్ర పెట్టి ఎందరు ఎంకికోయిన

జలీవం ఒక ఉచిత దంతవైద్య —7వ పేజీలో

వాటిపారుల గొంతులు తడుపుతూంది.

వెంకయ్యవరపు సుదర్శనమ్మగారి 51 వర్ధంతి సందర్భంలో 2 తేది శ్రీమతి జమ్మన్న రాజాగారిని సుదర్శన కళాభారతి తరఫున సన్మానిస్తున్న వి. ఆర్. డిగ్రీ. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శారదాదేవి. చిత్రంలో ఎడమవైపు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, కుడివైపు సుదర్శనమ్మ మహిళాసభ అధ్యక్షురాలు శ్రీమతి పి. శారదాదేవి.

జిల్లా వార్తలు

రట. ఇంత కలెక్టరుకు చెప్పుకున్నా పోలీసులకు ఈ దుర్మార్గులపై చర్యతీసుకునే దమ్ములేకపోయింది. గుప్ప తగులబెట్టిన వారు రొమ్ము విరుచుకుని తిరుగుతున్నారట; ఆస్తి అగ్నికి ఆహుతైన రైతు మాత్రం గుండెలుబాదుకుని విలపిస్తున్నారు. గండిపేటలో తెలుగు మండలాధీశులకు గట్టి శిక్షణే ఇచ్చినట్టున్నారు.

ఎస్. పి. గారూ, ఏమిటీ ఘోరం? పచ్చచొక్కాలు తొడిగినారు పచ్చిహంతకులైనా ఫర్వాలేదా? వారిపై చర్య తీసుకునేందుకు మీకు చేతులాడడంలేదా? మీ పోలీసులకు కాకీలబట్టలబదులు తనుపు చొక్కాలు తొడిగించండేమి?

డబ్బు తీసుకున్నారు ఇళ్లు కట్టించరేమి?

చిల్లకూరు మండలానికి చెందిన తిక్కవరం, పాతిచర్లవారిపాలెం, కొత్తకొండ, ఉడతావారి పాలెం గ్రామాల్లో 300

నెల్లూరు పొలిటిక్స్

విమర్శకుడు

పిల్లలకా శిక్ష?

[illegible] పిల్లలను జేర పెట్టడం ఘోరమైన విషయం, ప్రభుత్వ అధికారులు [illegible] విద్యార్థులా? అన్యాయం! అక్రమం!!

నెల్లూరు జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలలో సుమారు 21 వేలమంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. 9 తేది నుండి పరీక్షలు ప్రారంభమయ్యాయి.

రెండు లక్షల నిధి

[illegible] ప్రదేశ్ కాంగ్రెస్ నుండి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునికి రెండు లక్షల రూపాయల నిధి [illegible] అది జనార్థనరెడ్డి వర్గీయుల [illegible] సుబ్బారెడ్డిగారు [illegible] హైదరాబాదు [illegible]

అసలు సుబ్బారెడ్డి [illegible] ప్రముఖ నాయకుల పత్రికా ప్రకటనలు [illegible] Childish గా వుంది. నెల్లూరు [illegible] జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునికి గెలుపు ఓటమిల కారణాల విషయం ఏమి తెలుసు?

నెల్లూరు మునిసిపాలిటీలో కాంగ్రెస్ ఓటమికి సుబ్బారెడ్డిగారి [illegible] తప్ప మరో కారణం లేదు. నెల్లూరు నగరంలో కాంగ్రెస్‌కు అంత మహోపకారం చేసిన నాయకుడు మౌనంగా ఇంట్లో కూర్చుని వుంటే ఎంతమంచిదో చెప్పండి?

'కదిలేది కదిలించేది' [illegible] సుబ్బారెడ్డినే [illegible] ఎందుకు [illegible] ఒక్కసంగతి స్పష్టం- కె. వి. సుబ్బారెడ్డి గారు ప్రజలకు కొత్తగాదు; సుపరిచితులు; ఆయన్ని గూర్చి ఎవరు అనుకూలంగా ప్రతికూలంగా ప్రచారం చేసినా సరైన నిర్ణయానికి వచ్చేస్థితిలో వున్నారు ప్రజలు!

చక్కెర ఫ్యాక్టరీ

సాక్షాకారం- ఒకే, సహకారం- ఎన్నికల సంరంభం ఎక్కువగా వుంది. వీటిలో చక్కెర ఫ్యాక్టరీకి సంచలనాత్మకమైన ఎన్నికే కాబోతుందేమో!

ప్రభుత్వం ఈ ఎన్నికలను [illegible] పార్టీ ప్రాతిపదికమీదనే జరుపుతున్న [illegible] ఇంకా [illegible] తెలియడం లేదు.

చక్కెర ఫ్యాక్టరీకి [illegible] సుబ్బారెడ్డి [illegible] ప్రచార పర్యటనము [illegible] ప్రారంభించారు. బహుశా ఆయన స్వతంత్ర అభ్యర్థినేమో! తెలుగుదేశం తన స్వంత అభ్యర్థిని పెట్టుకుంటుందో, లేక సుబ్బారెడ్డిగారినే దత్త స్వీకారం చేస్తుందో తెలియదు.

కాంగ్రెస్ పక్షంగా [illegible] ఏమీలేదు. మనకూరు [illegible] అంటకరకం తప్ప! జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునికి సహజంగా ఆసక్తి వుండదు- ఆయన ప్రస్తుతం రాజీనామా అర్యతు [illegible] అస్థిరదశలో వున్నారు; కనక పర్యటన నాయకత్వం ప్రస్తుతం 'ఢిల్లీ [illegible]' ప్రయత్నంలో వున్నట్టుంది; జిల్లా సంగతులు వారికి [illegible] సహకార సంస్థలన్నింటికీ సంజీవరెడ్డి [illegible] కాయ గొంతులో పచ్చడిగా వుంటుంది; ఆయన రారవ తీసుకోబోరు సరిగదా, కాంగ్రెస్ పక్షంగా ఎవరైనా తీసుకునే [illegible] జనార్దనరెడ్డి [illegible] వున్నారు.

ఒక గెల్చిన కాంగ్రెస్ మంత్రి [illegible] పిల్చి [illegible] వున్నారు. తను [illegible] ప్రస్తుత పరిస్థితులలో ఆయన [illegible] తీసుకోవాలి; ఆయన [illegible] చక్కెర ఫ్యాక్టరీ ఎన్నిక [illegible] పరీక్ష!

సహకార ఎన్నికలకు సంబంధించి ఈ వారం పరిస్థితి ఇదండీ!

కావలి ట్రెజరీలో 50 లక్షల తెలుగుస్వాహా?

ఒక కావలి ప్రముఖుడు, ఒక ఎస్టేట్ రాయకుడు చేతులు కలిపి దాదాపు 60 లక్షల రూపాయల ప్రభుత్వ ధనాన్ని గుటకాయస్వాహా చేశారని ఒక వైపు వదంతి. 83 నుంచి 85 సంవత్సరం వరకు జరిగిందట ఈ స్వాహా. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నిధులను ట్రెజరీనుంచి డ్రా చేయడంలో ఈ గోల్మాల్ జరిగివుండవచ్చునని అనుమానం. మందులు, ఆహారం, కుటుంబనియంత్రణ, పశువైద్య [illegible] అన్ని పద్దులలో ప్రభుత్వం నిర్దేశించిన బడ్జెటుకుమించి ఖర్చుచేశారట. కావలి ప్రభుత్వ ఆస్పత్రికి 83-84 లో 2; 84-85 లో 3; 85-86లో 4 లక్షలరూపాయలు మాత్రం బడ్జెట్ వుండటే; కానీ డ్రా చేసింది 60 లక్షల వరకు వుండవచ్చునంటారు.

ఈ విషయం కృష్ణ [illegible] కూడా పోయినట్టుంది. [illegible] హైదరాబాదునుంచి ట్రెజరీల డిప్యూటీ డైరెక్టరు శ్రీ [illegible] విషయమై దర్యాప్తుకు కావలి నెల్లూరులు సందర్శించారట; [illegible] చేశామనికూడా వదంతి.

అయితే సంబంధీకులు ప్రభుత్వం [illegible] ఫలితంగా మొత్తం దర్యాప్తే మూలపడిపోయిందని వినికిడి. [illegible] వైద్య ఆరోగ్యశాఖ [illegible] చేసే అధికారమే మార్చి 1 తేదినుంచి ట్రెజరీలకు [illegible]

స్వాహాలు, కుంభకోణాలు తెలుగు ప్రభుత్వంలో ఎంత సాధారణమై పోయాయో, వాటిని అనాగ్రహించడం కూడా అంతే సాధారణమైపోతూంది. ప్రభుత్వధనాన్ని ఎంత అధికంగా దిగమ్రింగితే, వారికి ప్రభుత్వంలో అంత గుర్తింపు,గౌరవం; ఏంచేస్తాం,మనఖర్మ!

అరెస్టు

[illegible] స్వామి [illegible] పూడి బాలకృష్ణారెడ్డి ఇంటిపై దాడికి సంబంధించి పోలీసులు మరిద్దరు వ్యక్తులను అరెస్టుచేశారు. కోవూరుకు చెందిన యూనాటి రాజశేఖర్ (25) వాయుదు [illegible] (21) అరెస్టయ్యారు. వీరిద్దరినిగాని [illegible] కొండపల్లి సీతారామయ్య వర్గానికి చెందినవారు వీరు.

నక్సలైట్లు

జిల్లాలో కొండపల్లి సీతారామయ్య వర్గానికి చెందిన నక్సలైట్లు బాగా పాతుకుని పోతున్నారని పోలీసు వర్తమానం; [illegible] మొదలెట్టి హత్యాకాండలవరకు గ్రామీణ ప్రాంతాలలో తీవ్రవాద కార్యక్రమాలను క్రమపద్ధతిన విస్తరించుకుంటూ పోతున్నారట. పోలీసు అప్రమత్తంగా వుండకుంటే 1970 నాటి పరిస్థితి పునరావృతమయ్యే ప్రమాదముంది. జాగ్రత్త.

సి.పి.ఎం. "దౌర్జన్యం"

9 తేది పురయం [illegible] రూరల్ ఎస్. ఐ. 'దౌర్జన్యం' అంటూ ఒకవూరేగింపు పోతుంటే ఏమిటి సంగతి అంటే- [illegible] పల్లెలో సి. పి. ఎం. కి చెందిన [illegible] రమణయ్య [illegible] రెండు మార్చి 31 తేది రాత్రి [illegible] అతను సి. పి. ఎం. కు చెందిన [illegible] గ్రామస్థులు [illegible] చంద్రయ్య కృష్ణయ్య [illegible] గోపాల రెడ్డి మీద [illegible] రూరల్ పోలీస్ [illegible] ముగ్గురిని కస్టడీలోకి తీసుకున్నరట, అదట, ఈ దౌర్జన్యం వూరేగింపుకు కారణం.

